# "ఆడిపోసుకొనే-సంఘం"

> సంఘానికి తలవొగ్గితే పీల్చి పిప్పిచేస్తుంది. ఎదురుగా నిలుస్తే ఏమీ లేదు—ఆడిపోసుకోటం సంఘానికి అలవాటు — పై విషయాల్నే యీ చిన్నకథలో వ్యక్తపరచాను.

శ్రీ ఆయపిళ్ల సత్తిబాబు

"మాధవకవళం అమ్మా అని వాడవాడలు మారుమ్రోగేట్టు కూతలెడుతూందో భాల భిక్షువు. ఆని శీధములో ఆమె మాటకు జబాబుగా "మాధవకవళం అమ్మా" అని మరో "దీన ఆర్తు" దూరంగా ప్రతిధ్వనించి, తిరిగి వెంటనే అంతరించిపోతూంది అనంత ఆకాశంలో. బిక్షుకమాత్రం కించిత్తయినా చలించకుండా, విసుగు విరామంలేకుండా ప్రతిగుమ్మం ముందునుంచుని "మాధవకవళం తల్లిగారూ" అని హృదయం కరిగించేలా పిలుస్తోనే వుంది. నల్లరాయిని జోలినవారి కాఠిన్య హృదయాలు ఎందుకు జాలి వహిస్తాయి?—

"పో!—పో!! నీకోసం మూతబెట్టి వుంచలేదు. దాచిపెట్టినట్టు అడుగుతూంది పాడుముండ" అని కసరుతున్నారు కొందరు యువతులు. "ఇది దొంగముండ్రా— చీకటి పడగానే ఇల్లిల్లు తిరిగి గుట్టురట్లు కనిపెట్టి వాళ్ల నాయకులతో చెప్తుంది" అని మరికొందరు కర్కశ హృదయులు దభేలున తలుపులు వేస్తున్నారు.

"రంకుబోతుముండ!—రాత్రల్లాతిరిగి వచ్చిపొయ్యే తాగుబోతుల్ని వలలో వేసుకుని పొట్టపోషించుకుంటోంది" అని తిడుతున్నారు మరికొందరు. బిక్షుక మాత్రం చలించని హృదయంతో దరిద్రదేవత వెంటాడుతూంటే వీధులన్నీ తిరుగుతూనే వుంది.

ఇంక మిగిలినదల్లా అది ఒక్క వీధే! ఆపట్నానికి అదే ఆఖరు వీధికూడ. ఆమె మరొక్కసారి పిడచకట్టిన నీరసపు గొంతుకతో "మాధవకవళం తల్లిగారూ" అని దీనంగా ఓ కేకపెట్టింది. కాని అప్పుడే 10 గంటలకు పైగాఅవటంవల్ల ఊరంతా మాటుమణిగిపోయింది. ఆమె పిలుపుకు ఏ యింటి తలుపుకూడ తెరువబడలేదు. దూరంగా స్మశానవాకిట్లో నక్కలుమాత్రం నీ కాకలయితే మాదగ్గరకు రా" అని అరచాయి.


## కార్యాలయము మార్పు

"కథాంజలి" కార్యాలయమును తే 1-8-41 దినుంచి 103, ఆర్మీనియన్ వీధికి మార్చినాము గనుక, ఇకమీద వ్రాసేవుత్తరాలన్నీ ఈక్రింది విలాసమునకు వ్రాయగోరుచున్నాము.

మేనేజరు
కథాంజలి కార్యాలయము
103, ఆర్మీనియన్ వీధి,
జి. టి. మద్రాసు

ఈపూటకు నాగతింతేగామాలు నను కుని, నిరాశాదృక్కులతో చుట్టూ ఓసారి చూచింది బిక్షుక. ఆవీధి చివర ఎదో చిన్న వెలుగు ఆమెకు గోచరించింది. ఆశతో ఆ జ్యోతివున్న తావుకుపోయిచూచింది. గదిలో ఎవరూ అగపించక పోయినా తలుపులు మాత్రం తీసేవున్నయి. ఆమె మళ్ళా తనపాత పిలుపుతోనే "మాధవకవళం తల్లీ" అని దీనంగా పిలిచింది. ఎక్కడలాగే ఆమెకు ఎటువంటి—జబాబుకూడ రాలేదు. బిక్షుకసాహసించి గుమ్మాలనెక్కి లోనికివొంగిచూచింది ఎవరో అబ్బాయి దీర్ఘంగా చదువుకుంటున్నాడు. "మాధవకవళం తండ్రిగారూ" అని ఉగ్గుపాలనుండే నేర్పిన పంచాక్షర మంత్రాన్నే తిరిగి జపించింది. అతడు తలను పైకెత్తి ఆత్రంగా అడిగాడు "ఏం కావాలి?"

ఆమె కాళీ గిన్నెను పైకిచూపింది "కామందులు బాబూ! పట్టెడు మెతుకులు. "ఇది తీసుకో" అని అతడో బేడకాసును ఆమె గిన్నెలో పడవేశాడు. ఆమె ఆశ్చర్యంతో అతనివైపు చూచింది. అతడూ ఆమె వాలిపోయిన కళ్లల్లోకి చూశాడు. తైలసంస్కారం లేక అరుణకాంతులను వెదజల్లే ఆమె ముంగురులు, బంగారుచాయపై మాసిన సరుగంచుచీర రెట్టింపు అందాన్నిస్తున్నయ్. ఆమె కృతజ్ఞతతో అతనివైపోసారిచూచి "వస్తాను" బాబయ్యా అంది.

"భయంలేదు. రోజూ వస్తూవుండు" అని వెనక్కుతిరిగి వెళ్లిపోతూన్న ఆమెతో అన్నాడు.

ఆమె రోజూ అలా కొస్తూనేవుంది. అతడూ ఆమెకు తగు సాయమును చేస్తున్నాడు... సంఘానికి కళ్లు కుట్టాయి. "మానేజరు రాజుగారబ్బాయి ముష్టి రోచనముండతో వ్యాపారాలు సాగిస్తున్నాట్ట." అని వారిపై అంకు వేసింది. కాని మానేజరుగారు మాత్రం ఏమీ జోక్యం చేసుకున్నట్టు లేదు.

ఇప్పుడు మానేజరుగా రబ్బాయి ఆ పట్నానికి కలెక్టరుగా వున్నాడు. అతడు—ఆమె కలసి ప్రతిసభకు, విందుకు వెళ్తారు. సభల్లో వారికే అగ్రస్థానం కూడ యిస్తారు. లోపల సంఘం గొణుక్కుంటూనే వుంది. అతడు మాత్రం ఆమెను "చెల్లి" అని పిలుస్తాడు. ఆమె ఎప్పట్లానే "బాబయ్యా" అని సంబోధిస్తుంది. ఇది విన్న లోకులు అంటారు "ఆఁ—ఇది ఓవేషం!—పైకిల్లా తిరిగిలోపల —ఊఁ—ఎవరికి తెలీదు" అని—

అతడు కొన్నాళ్ళకు యింకో పిల్లను వివాహంకూడ చేసుకున్నాడు. ఇప్పటికి సంఘం వారిని నిందుస్తూనే వుంది.

"ఆఁ—పూర్వ ఒహాటయితే—ఇప్పుడు రొండూ" అని ఇంకొహాప్పుడు (రాజుకు) ఆమెకు వివాహం చేస్తే—ఆడి పోసుకొనే సంఘం ఏమనుకుంటుందో?—